సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
18 వ వసంతంలోకి
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
బుధవారం 6 నవంబరు 2024

# దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దు

- కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలి.
- కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకురావాలి.
- నాదులాపూర్ శివారులో వరి కోత పనులు పరిశీలించిన కలెక్టర్.
- డాకూర్ ,నాదులాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను , ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన

: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు





మిగతా 4లో

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు రవాణా చేపట్టాలి

: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మిగతా 5లో

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ

:జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మిగతా 5లో

# దాన్యం కొనుగోలులోరైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు : అదనపు కలెక్టర్ నగేష్



మిగతా 5 లో

# హోటల్లలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

: సిద్దిపేట మున్సిపల్ కమిషనర్





మిగతా 4లో

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**-రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి -దొడ్డు వడ్లకు బోనస్ ఇవ్వాలి -సొసైటీ చైర్మన్ ములుకల కనక రాజు**



చిన్నకోడూరు,(సూర్య) మేజర్ న్యూస్ : రైతు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని గంగాపూర్ సొసైటీ చైర్మన్ ములుకల కనకరాజు అన్నారు. మంగళవారం మండలంలోని చెల్ల అంకిరెడ్డి పల్లి గ్రామంలో గంగాపూర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా ప్రభుత్వం త్వరితగతిన ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. రైతులు పండించిన దొడ్డు వడ్లకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, మాయ మాటలతో గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ, రైతుబంధు,రైతు బీమా వంటి అనేక పథకాలు ఇవ్వడం మరిచి రైతులను మోసం చేశారని ఆరోపించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు...ముఖ్యమంత్రి కేసీఆర్ పదేండ్ల పాలనలో సంక్షేమ పథకాలతో రైతులు సంతోషంగా ఉన్నారని గుర్తు చేశారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని.. కొనుగోలు కేంద్రానికి పట్టే దారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు,బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ ప్రతులను తీసుకొని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం తాజా మాజీ మండల అధ్యక్షులు కాముని ఉమేష్ చంద్ర, నాయకులు కొండం రవీందర్ రెడ్డి,గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజవ్వ, మాజీ ఎంపీటీసీ సభ్యులు పర్శరాములు, సొసైటీ సీఈఓ నాగరాజు, సిబ్బంది పర్శరాములు, శ్రీకాంత్, రైతులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**-కార్మికులకు మండల సంఘం అండగా ఉంటుంది.. -భవన నిర్మాణ కార్మికులను పట్టించుకోని ప్రభుత్వాలు -సంఘం మండల అధ్యక్షుడు చెరుకు నారాయణ**



చిన్నకోడూరు,(సూర్య)మేజర్ న్యూస్ : మండల పరిధిలోని అల్లీపూర్ గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికుడు జనుగురు కనకయ్య అనారోగ్యంతో ఇటీవల మరణించాడు. విషయం తెలుసుకున్న భవన నిర్మాణ కార్మిక మండల సంఘం నాయకులు మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను పరమార్శించి,మృతుడి భార్య భారతవ్వ కు రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం సంఘం మండల అధ్యక్షుడు చెరుకు నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ... భవన నిర్మాణ కార్మికులు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న..ప్రభుత్వాలు కార్మికుల సమస్యలు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు.భవన నిర్మాణ కార్మికులకు ఎటువంటి ఆర్థిక సాయం అందించక పోవడం శోచనీయమన్నారు. భవన నిర్మాణ కార్మికులకు మండల సంఘం అండగా ఉంటుందని తెలిపారు.కార్యక్రమంలో పి రమేష్, కామ లింగయ్య,ఆర్ నర్సయ్య,చెప్యాల రాజు, లింగం, నీలయ్య ,రాజు, రాజమల్లు,చౌదారం చిన్న మల్లయ్య, ఎం రాజమల్లు,నర్సింలు,మెట్ల లింగం,పిల్లి శ్రీనివాస్,రాయమల్లు,ఆయా గ్రామాల అధ్యక్షులు,సభ్యులు ఉన్నారు.

# సర్పంచ్‌ల ఆత్మహత్యల పాపం బిఆర్ఎస్ దే..!

**-గత పదేండ్లలో గ్రామ పంచాయితీ పాలనా అస్తవ్యస్తం -అబద్ధపు మాటల్లో ముందున్న హరీష్ రావ్ : మండల పార్టీ అధ్యక్షుడు మీసం మహేందర్ యాదవ్**

చిన్నకోడూరు,(సూర్య)మేజర్ న్యూస్ :గత కేసీఆర్ పదేండ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని..సర్పంచ్ ఆత్మహత్యల పాపం బిఆర్ఎస్ దేనని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మీసం మహేందర్ యాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన చిన్నకోడూరులో ఆయన మాట్లాడుతూ...బిఆర్ఎస్ హయాంలో గ్రామపంచాయతీ కార్మికులను వెట్టిచాకిరి చేయించుకుని జీతాలు ఇవ్వలేదన్నారు. గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాక, కనీసం వారి జీతాలు అందక రాష్ట్రంలో ఎంతో మంది సర్పంచ్ లు ఆత్మహత్యలు చేసుకున్నారన్నారు. జీతాలు, బిల్లులు రాక అప్పులపాలై సర్పంచ్ లు ఆత్మహత్య చేసుకుంటే కనీసం కేసీఆర్,హరీష్ రావు ఆత్మహత్య చేసుకున్న సర్పంచ్ కుటుంబాలను పరామర్శించేందుకు వెళ్లలేదని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే గ్రామ పంచాయతీల పాలన అస్తవ్యస్తంగా మారిందని గుర్తు చేశారు.కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన సంవత్సరం గడవకముందే సర్పంచ్ ల జీవితాలు...బిల్లులు రాక ఆగమాయ్యారని మాజీ మంత్రి హరీష్ రావ్ మాట్లాడడం సిగ్గుచేటన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్నప్పుడు సర్పంచ్ ల జీవితాలతో



ఆడుకుని...అధికారం కోల్పోయి ఏమి చేయాలో అర్థం కాలేక సర్పంచ్ లపై మొసలి కన్నీరు కారుస్తూ మరోసారి తన అబద్ధపు మాటలతో హరీష్ రావ్ మోసం చేయాలని చూస్తున్నారన్నారు.గత ప్రభుత్వ హయాంలో ధర్నా చౌక్ ఎత్తివేసిన బిఆర్ఎస్ నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితి లో లేరని..ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద జల్లే ప్రయత్నం మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎన్సెసెల్ జిల్లా కార్యదర్శి పొన్నాల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, ఎస్సీసెల్ మాజీ మండల అధ్యక్షుడు కోర్రి శంకర్,నాయకులు నముండ్ల వినోద్ పాల్గొన్నారు.

# విద్యార్థులకు టై,బెల్టులు పంపిణీ

చిన్నకోడూరు, (సూర్య) మేజర్ న్యూస్ : నేస్తం ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థిని,విద్యార్థులకు టై, బెల్ట్ ,షూ లను జడ్పీహెచ్ఎస్ ఇబ్రహీం నగర్ స్కూల్లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి గా చిన్నకోడూరు మండల ఎంఈఓ యాదవ్ రెడ్డి, హెచ్ఎం కృష్ణ మోహన్, నేస్తం ఫౌండేషన్ చైర్మన్ టి ప్రకాష్ గౌడ్, వైస్ చైర్మన్ నాయకం సంజీవ్,సభ్యులు ఎన్ రామచంద్రన్ గౌడ్, శివకుమార్ గౌడ్, ఎల్లం గౌడ్,కే. చంద్రం,ఎన్. శ్రీనివాస్ గౌడ్, కే. మల్లేష్ యాదవ్, సిహెచ్. సురేష్ గౌడ్,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అధైర్యపడొద్దు అండగా ఉంటా

**బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్ రెడ్డి**



మిరుదొడ్డి,మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి చెందిన ఆరేటి బాలయ్య గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం చేయించుకోలేక ఇటీవల మరణించడంతో మంగళ వారం రోజున బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్ రెడ్డి మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.అనంతరం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దినసరి కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించిన కుటుంబ యజమానే మరణి%శ్%చడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.అధైర్యపడొద్దు కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తూ అండగా ఉంటానని మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు కాసకిష్టయ్య, గొట్టం బైరయ్య ,తోట వెంకటరెడ్డి ,చంద్రారెడ్డి బాలరాజ్ ,దార మల్లయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# చట్ పూజల ఏర్పాట్లపై సమావేశం



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీలో చట్ పూజా ఏర్పాట్ల గురించి పోచమ్మబస్తీ'లోని దుర్గామాత ఆలయంలో కమిటీ సభ్యులతో కలిసి రాష్ట్ర కార్మిక నాయకులు వి.వరప్రసాద్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఆలయాన్ని శుద్ధి చేసి, పెయింటింగ్ పనులను పూర్తి చేయాలని సమావేశంలో తీర్మానించారు.ఈ సారి కూడా చట్ పూజ కార్యక్రమాలను విజయవంతం చేయాలని వరప్రసాద్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దినానాథ్, రాజారామ్, శ్రీమన్నారాయణ, చంద్రశేఖర్, జె.జె సింగ్, అఖిలేష్ సింగ్, ఉద్యానంద్, శ్రవణ్, రాజ్ కుమార్, ముకేష్, తివారి, లక్ష్మన్, జితేందర్, ఉదయ్, విజయ్, స్థానికులు పాల్గొన్నారు.

## శ్రీ రాచన్న స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



కోహీర్, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బడంపేట గ్రామంలో వేలసిన శ్రీ రాచన్న స్వామి వారి దేవస్థానంలో కార్తీక మాసం ఉత్సవాల్లో భాగంగా శ్రీ స్వామివారికి ప్రాతః కాల రుద్రాభిషేకం అమ్మ వారికి కుంకుమార్చన నిర్వహించడం జరిగింది. ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు జహీరాబాద్ డిఎస్పీ రాంమోహన్ రెడ్డి, సిఐ. శివ లింగం స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి కార్తీక దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి శివరుద్రప్ప, దయానంద్ పటేల్ ఆలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయ తృతీయ వార్షికోత్సవ కరపత్రిక విడుదల

**- దైవ చింతనే మనసుకు, మనిషికి ప్రశాంతత - కరపత్రాన్ని విడుదల చేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు**



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సదాశివపేట పట్టణ, మద్దికుంట చౌరస్తాలో నెలకొల్పినటువంటి శ్రీ వైష్ణవి మాత, హనుమాన్, ద్వాదశ జ్యోతిర్లింగ దేవాలయము తృతీయ వార్షికోత్సవ ఆహ్వాన కరపత్రికను మంగళవారం నాడు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తన నివాసంలో పులిమామిడి రాజు తన కరకమలములచే ఆవిష్కరించారు. తదుపరి శ్రీ హరిచంద్ర మహారాజ్ మాట్లాడుతూ బుధవారం నుండి శుక్రవారం వరకు శ్రీ హరి చందర్ పూర్వమఠం నుండి శ్రీ వైష్ణవి హనుమాన్ ద్వాదశ జ్యోతిర్లింగముల వరకు 51 కలశములతో శోభాయాత్ర జరుగుతుందని, 13వ తేదీ రోజు గోపూజ, గజారోహణం, గణపతి పూజ, అగ్ని ప్రతిష్ట, గణపతి హోమం, జరుగుతుందని, 15 వ తేదీన ఆవాహిత దేవత పూజ, మహా రుద్రాభిషేకం, శ్రీ రుద్ర హోమం, పూర్ణాహుతి, మంగళహారతి, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమములు జరుగుతాయని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీశ్రీశ్రీ అవధూత గిరి మహారాజు బర్దిపూర్, శ్రీశ్రీ దేవగిరి మహారాజ్ ముంగి స్వాములు విచ్చేయుచున్నారని తెలియపరిచారు. తదుపరి పులిమామిడి రాజు మాట్లాడుతూ దైవ చింతన అనేది మనిషికి ఉల్లాసాన్ని, ఆనందాన్ని మరియు భక్తి పరవశాన్ని కలిగిస్తుందని అన్నారు. ఇట్టి భగవత్ కార్యక్రమంలో భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పత్రికా ముఖంగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫుల్ సింగ్ మహారాజ్, లక్ష్మణ్, శివకుమార్ ముదిరాజ్ మరియు పి.ఎం.ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, నల్ల ఆనంద్ (చిన్న ), రాము, అఖిల్, నరేష్, మనోజ్, సోమ శంకర్, మునిపల్లి రమేష్ మొదలగు వారు పాల్గొన్నారు.

# కులగణన విప్లవాత్మక మైనది

## డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

గజ్వేల్ మేజర్ న్యూస్ :-కాంగ్రెస్ ఎన్నికల మ్యానిపెస్టోలో పొందుపరిచిన విధంగా ఒబిసి కుల గణనను చెపట్టడటం విప్లవాత్మక మైనదని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. కులగణన పై కాంగ్రెస్ పార్టి అగ్రనేతలు రాహుల్ గాంధి,మల్లి కార్జున ఖర్గెలు మేధావులు,సామాజిక వేత్తలు, ప్రజా సంఘాలతో జరిపిన సంప్రదింపు ల చర్చలలో డిబిఎఫ్ నేత శంకర్ బృందం పాల్గొని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ కులగణన ను చెస్తానని హమి ఇచ్చి జాతీయ అంశం గా,ఎన్నికల ఎజెండాగా మార్చి భారత రాజ్యాంగం ప్రకటించిన సామాజిక న్యాయానికి బాటలు వెస్తున్న కాంగ్రెస్ కు దళిత బహుజన ఫ్రంట్ తరపున హృదయ పూర్వక అభినందనలు తెలియజెస్తున్నామని తెలిపారు. ఎన్నికల హమిలకే పరిమితం కాకుండా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన పొరుగు రాష్టం కర్ణాటకలో కులగణన ను నిర్వహించి హమి ని నిలబెట్టు కోవడం హర్షనీయం అన్నారు. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సైతం సమగ్ర కుల గణనకు శ్రీ కారం చుట్టడం విప్లవాత్మక మైన చర్యలకు అడుగులు వేసి తద్వారా సామాజిక న్యాయ సాధనకు బాటలు వెస్తున్నారని కొరియాడారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం లో చేవెళ్ళ డిక్లరేషన్ పేరుతో ఎన్నికల హమిలో ఎస్సీ ఎస్టీ లకు ఇచ్చిన హమీలను నెరవేర్చె విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ని ఆదేశించాలని కోరారు. ముఖ్యంగా అంబేద్కర్ ఆభయ హస్తం పేరుతో ప్రతికుటుంబానికి 12 లక్షల ఆర్థిక సహాయ పథకం నేటికి ప్రారంభించలేదనీ, ఎస్సీ కార్పొరేషన్ స్వయం ఉపాధి పథకాలకు శ్రీకారం చుట్టలేదనీ అన్నారు.ఎస్సీ ల రిజర్వేషన్ 18 శాతం పెంచుతామనె హమీని నేర వెర్చాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ ఎస్టీ ల పై



కులదూషణ,అత్యాచారాలు ఆరికట్టడంలో అలసత్వం కొనసాగుతున్నదన్నారు. బాధితులకు నష్టపరిహారం, పునరావాసం చెల్లింపు విషయంలో గత ప్రభుత్వం అనుసరించి న జాప్యాన్ని ఈ ప్రభుత్వం కొనసాగిస్తున్నదని వివరించారు. విదేశాలలో ఉన్నత విద్యకు ఆర్థిక మద్దతు అందించే అంబేద్కర్ విద్యానిధి పథకం అమలు నత్తనడక నడుస్తున్నదన్నారు. ఈ పథకానికి పెరుగుతున్న ఖర్చులకు అనుగుణంగా 40 లక్షలు ప్రతి విద్యార్థి కి చెల్లించాలని, పెండింగ్ లో వున్న సహయాన్ని అందించాలని కొరారు. అదే విధంగా విద్యార్థులకు చెల్లించాల్సిన పెండింగ్ స్కాలర్ షిప్ లు,పీజు రియంబర్స్ మెంట్స్ చెల్లించకపొవడంతో విద్యార్థులు పై చదువులకు వెళ్ళడానికి ప్రైవేట్ కళాశాలల యజమాన్యాలు సర్టిఫికేట్ లు ఇవ్వకపొవడంతో నానా అవస్థల పాలవుతున్నారని స్పష్టం చేశారు. దళితుల అభివృద్ధి సంక్షేమానికి మారుపేరైన కాంగ్రెస్ దళితుల అభివృద్ధి కి కట్టుబడి వుండాలని కొరారు. ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ రాష్ట్ర నాయకులు దుబాషి సంజివ్, బిసి సంఘాల నాయకులు రాచకొండ వెంకన్న, న్యాయవాది పొన్నం దెవరాజ్ గౌడ్, సామాజిక కార్యకర్త లు జాన్ , శివలింగం తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలపై సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ కఠిన చర్యలు



సిద్దిపేట(ఆర్ సి)మేజర్ న్యూస్ : అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవన్నారు సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్.సిద్దిపేట పట్టణంలోని స్థానిక హౌసింగ్ బోర్డ్ లోని చైతన్యపురి కాలనీలో రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టారన్న ఫిర్యాదు మేరకు మంగళవారం సిద్దిపేట మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ టౌన్ ప్లానింగ్ సిబ్బందితో సంబంధిత ప్రాంతానికి వెళ్లి కనీలను తొలగించారు.ఆ రోడ్డు మరో సారి ఆక్రమణకు గురి కాకుండా నూతనంగా రోడ్డు వేయిస్తామన్నారు కమిషనర్.పట్టణంలో నూతనంగా నిర్మించే గృహ యజమానులు సైతం తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని నిబంధనలకు అనుగుణంగా నిర్మాణాలు చేపట్టాలని రోడ్డు ఆక్రమణ చేయకుండా సెట్ బ్యాక్ లు పాటించాలన్నారు.ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.అనంతరం మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్ తన కార్యాలయంలో సంబంధిత అధికారులు,సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశార.ఈ సందర్భంగా పట్టణంలో గల టిఫిన్ సెంటర్ లు,హొటల్ లు ఇతరత్రా వాణిజ్య వ్యాపారులు రోడ్డుపైకి వచ్చేలా వేసిన రేకుల షెడ్ లను వెంటనే తొలగించాలని ఫుట్ పాత్ లను ఆక్రమించి ఎవరూ కూడా వ్యాపారాలు చేయకుండా చర్యలు చేపట్టాలని సూచించారు.ఫుట్ పాత్ లను ఆక్రమించి వ్యాపారాలు గానీ అడ్వర్టైజ్మెంట్ ఫ్లెక్సీలను గానీ ఏర్పాటు చేసినా తొలగించాలని ఆదేశించారు.ఫుట్ పాత్ లు కేవలం పాదాచారుల కొరకు నిర్మించారని వాటిని ఎవరైనా ఆక్రమిస్తే చర్యలు తప్పవన్నారు.పార్కింగ్ లేని ప్రాంతాల్లో వాహనాలు నిలపకుండా చూడాలని ట్రాఫిక్ సిఐకి సూచించారు.అంతేకాకుండా వారంలో ఒకరోజు స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేస్తామన్నారు.ఈ సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి,ప్రేరణ,దేవరాజు,పృథ్వి,సానిటరీ ఇన్స్పెక్టర్ లు వనిత,మాధవి,ట్రాఫిక్ సిఐ,ఎస్ఐ ప్రవీణ్ కుమార్,గోపాల్ రెడ్డిలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలి

## జిల్లా పరిశీలకులు నితిన్



పెద్దశంకరంపేట్.. మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య ను అందించాలని మెదక్ జిల్లా విద్యాశాఖ పరిశీలకులు నితిన్ అన్నారు.. మంగళవారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని బద్దారం.. పెద్ద శంకరంపేట ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాధికారి తో పాటు పరిశీలించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎఫ్ ఎల్ ఎన్ సోపానాల ప్రకారం విద్యా బోధన అందించాలన్నారు.. అనంతరం ఆయా పాఠశాలలో పలు రికార్డులను వారు పరిశీలించారు.. ఆయన వెంట పెద్ద శంకరంపేట మండల విద్యాధికారి డి వెంకటేశం.. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విట్టల్.. ఉపదేశ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర స్థల పరిశీలన

## జిల్లా వైద్యాధికారి శ్రీరామ్



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించబడ్డ ఆరోగ్య ఉప కేంద్రాన్ని మంగళవారం జిల్లా వైద్యాధికారి శ్రీరామ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా నిర్మించబడ్డ ఆరోగ్య ఉప కేంద్రం పల్లె దవాఖాన పనులు పూర్తయ్యాయని. త్వరలోనే మినిస్టర్,ఎంపీ,ఎమ్మెల్యే, చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేస్తామని తెలిపారు. హాస్పటల్ కు ఆయుష్మాన్ భారత్ కింద డాక్టర్ ను కూడా నియమించామన్నారు. అలాగే మండల కేంద్రానికి నూతనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి గత సంవత్సరం ఒక కోటి 43 లక్షలు మంజూరు కాగా ఇప్పటి ధరల రీత్యా రెండు కోట్ల 45 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు. జిల్లా కలెక్టర్, దృష్టికి తీసుకువెళ్లి టెండర్లు ప్రక్రియ ప్రారంభమయ్యేలా చూస్తామన్నారు. అలాగే నూతనంగా నిర్మించబడ్డ పల్లె దావఖాన ను త్వరలోనే ప ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మారం ఆసుపత్రి డాక్టర్ హరిప్రియ, డాక్టర్ సాయి కృష్ణ, వెంకటేశ్వర్లు,ఏఎన్ఎం బాలమణి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పంజా మహేందర్, నసీరుద్దీన్, మాజీ సర్పంచ్ కొమ్మటసత్యనారాయణ,వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, గుమ్మల అజయ్, శ్రీకాంత్ గౌడ్, సర్వేర్ ప్రశాంత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



టేక్మాల్, మేజర్ న్యూస్: తెలంగాణ ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అధికారులకు సూచించింది. మంగళవారం ఆందోల్ నియోజకవర్గం లోని టేక్మాల్ మండలం లోని తంప్లూర్ గ్రామంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది . ఈ కార్యక్రమం లో గ్రామ మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ ఖలీల్, పంచయత్ సెక్రటరీ, నాయకులు లక్ష్మణ్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# దళారులను ఆశ్రయించి రైతులు మోసపోవద్దు

- కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలి. - కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యం తీసుకురావాలి.

- నాదులాపూర్ శివారులో వరి కోత పనులు పరిశీలించిన కలెక్టర్. - డాకూర్ ,నాదులాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను , ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...రైతులు ఆరుగాలం శ్రమించి తాము పండించిన వరి ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోవద్దని ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం అందోల్ మండలం ,డాకూర్ ,నాదులాపూర్ లలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ – ఐ కె పి ఆధ్వర్యంలో నెలకొల్పిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, నాదులాపూర్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు . సరైన తేమ శాతం ఉన్న ధాన్యాన్ని తూకం వేయాలని రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రంలో రైతులకు అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని సిబ్బందికి కలెక్టర్ సూచించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి కేంద్రాల నిర్వాహకులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ వెంట వెంటనే జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతుల సీరియల్ రిజిస్టర్ ను కలెక్టర్ పరిశీలించారు. చివరి గింజ వరకు కొనాలని అధికారులను ఆదేశించారు .కొనుకోలు కేంద్రాలవద్ద నిర్వహణ దారులు నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు .ఈ సందర్భంగా గ్రామ శివారు లో హార్వెస్టర్ సహాయంతో నిర్వహిస్తున్న వరి కోత పనులను కలెక్టర్ పరిశీలించారు . హార్వేస్టర్ తో వరికొస్తున్న పొలం లోకి దిగి వరి కోతవిధానాన్నిపరిశీలించారు .వరి కోత యంత్రం వేగం ఆర్పియం పెట్టి వరి కోస్తున్నారని యంత్ర యజమానిని ప్రశ్నించారు ? కోత సమయంలో మిషన్ ఆర్పిఎం 18 కన్నా ఎక్కువ ఉండేలా చూడాలని తద్వారా రైతుల ధాన్యంలో తాలు చెత్త లేకుండా నాణ్యమైన ధాన్యం వచ్చే అవకాశం రైతులకు సూచించరారు అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. మధ్యాన్నం భోజన పథకాన్ని పరిశీలించారు. ఆహారంలో పోషకవిలువలను పరిగణం లోకి తీసుకోవాలన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు . ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు .ప్రభుత్వ పాఠశాలలో మెరిట్ ఉన్న ఉపాధ్యాయులు ఉన్నారని వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామస్తులకు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులు ఉపాధ్యాయుల విద్యా ప్రమాణాలు పై అవగాహన కల్పించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్ , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి జ్యోతి , అదనపు పి డి డి ఆర్ డి ఓ జంగారెడ్డి , ఐ కే పి సిబ్బంది పాల్గొన్నారు .

# హెూటల్లలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

## సిద్దిపేట మున్సిపల్ కమిషనర్

సిద్దిపేట(ఆర్ సి)మేజర్ న్యూస్: సిద్దిపేట మున్సిపల్ కమిషన్ అశ్రిత్ కుమార్ మంగళవారం పట్టణంలోని పలు ప్రాంతాలలో పర్యటించారు. 33వ వార్డులో కౌన్సిలర్ మోయిజ్ తో కలిసి వార్డులో పర్యటించారు. వార్డులో మురికి కాలువలో చెత్త తొలగించాలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. పాత మార్కెట్ వద్ద చెత్త ఉండడం గమనించి వెంటనే చెత్త,చీదు,పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. శ్రీరామ హాస్పిటల్ వారు జనరేటర్ ని రోడ్డుపై ఏర్పాటు చేయడం గమనించి వెంటనే జనరేటర్ తొలగించాలని హాస్పిటల్ వ్యర్థాలను బయటపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. హాస్పిటల్ ప్రాంగణంలో మొబైల్ టిఫిన్ సెంటర్ వాహనం ఉండడం గమనించి ఆ వాహనం వెంటనే తొలగించాలని లేనిచో అక్కడ వాహనం వెనుక చెత్త కుప్ప ఏర్పడుతుందని వెంటనే వాహనాన్ని తొలగింప చేసి మరోసారి వాహనాన్ని అక్కడ నిలపరాదని వారికి సూచించి అక్కడ చెత్తను వెంటనే తొలగించాలని



ఆదేశించారు. వార్డులో నూతనంగా గృహ నిర్మాణాలు చేపట్టే యజమానులు గృహ నిర్మాణ వ్యర్థాలను బయటపడేయడం గమనించి వెంటనే తొలగింప చేయాలని రోడ్డుపై ఉన్నటువంటి కంకర ఇసుకను తొలగించాలని టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించారు. పట్టణంలో ఎవరు కూడా మంచి నీటి నల్లాలకు మోటార్ లను బిగించవద్దన్నారు. వార్డులో పర్యటిస్తున్న సందర్భంలో



పలు గృహ యజమానులు నల్లాలకు మోటార్ బిగించడం గమనించి వెంటనే తొలగింపచేశారు. ఆసిఫ్ అనే వ్యక్తి మోటార్ బిగించడమే కాకుండా ఆ నీరు వృథాగా రోడ్డు మీదకు వెళ్ళడం గమనించి మోటార్ నీ సీజ్ చేశారు కమీషనర్. 18వ వార్డులో హనుమాన్ నగర్ లో యూజీడికి సంబంధించిన సమస్య ఉందన్న ఫిర్యాదుమేరకు కమిషనర్ సంబంధిత అధికారులతో పర్యటించి వెంటనే సమస్య పరిష్కరించాలని ఏఈఈ పృథ్విని ఆదేశించారు. నర్సాపూర్ రోడ్డు వైపు ఉన్నటువంటి నరసింహ స్వామి మటన్ %డ%చికెన్ సెంటర్ వారు అనుమతులు లేకుండానే యూజీడి కనెక్షన్ కలుపుకోవడం ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తుండడం వలన వారికి ఐదు వేల రూపాయలు జరిమాన విధించారు. 33వ వార్డులో శ్రీరామ హాస్పిటల్ డయాగ్నోస్టిక్ వారు హాస్పిటల్ సంబంధిత వ్యర్థాలను బయట వేయటం గమనించి వారికి సైతం ఐదు వేల రూపాయలు జరిమాన విధించారు. హైదరాబాద్ రోడ్డులోని హయత్ హెూటల్ నిర్వహణ సరిగా లేకపోవటం అపరిశుభ్రంగా ఉండటంతో ముప్పై వేల రూపాయల జరిమాన విధించారు. మెదక్ రోడ్డులోని అక్షయ హెూటల్ వారికి పదిహేను వేల రూపాయల జరిమాన విధించారు. నర్సాపూర్ చౌరస్తా వద్ద నూతనంగా నిర్మిస్తున్న నేషనల్ మార్ట్ వారు అనుమతులు లేకుండా యూజీడి కనెక్షన్ తీసుకోవటం వలన వారికి లక్ష రూపాయల జరిమాన విధించాలని సానిటరీ ఇన్స్పెక్టర్ వనితని ఆదేశించారు మున్సిపల్ కమిషనర్ అశ్రిత్ కుమార్. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మోయిన్, అడ్డగట్ల అంజి,అధికారులు దేవరాజు,పృథ్వి,వనిత తదితరులు పాల్గొన్నారు.

## డిస్నీ ప్రోగ్రాం కు ఎంపికైన రావు స్కూల్ విద్యార్థులు



కొండాపూర్ మేజర్ న్యూస్:– కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ లో సంగారెడ్డి రావు స్కూల్ బ్రాంచ్ నుండి 12 మంది జూనియర్ కబడ్డీ ఆటగాళ్లు నవంబర్ 7 2024న ప్రసారమయ్యే డిస్నీ ప్లస్ ప్రోగ్రాం లో పాల్గొనడానికి ఎంపికయ్యారు విద్యార్థుల స్పోర్ట్స్ అభిరుచిని ప్రోత్సహిస్తూ రావు స్కూల్ మేనేజ్మెంట్ వారు అందిస్తున్న సహకార వాతావరణం వలన ఈ అద్భుత అవకాశాలు కలుగుతున్నాయి ఈ విజయం రావు స్కూల్ గ్రూప్ సీఈవో నితిన్ రావు పోల్సాని స్పోర్ట్స్ పై ప్రత్యేక శ్రద్ధ విద్యార్థుల పట్ల ఆయన ఆసక్తి వలన సాధ్యమైంది విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించడానికి ఆయన చేస్తున్న కృషి వల్ల విద్యార్థు లకు ఆటలు అద్భుత అవకాశాలు ఏర్పడుతున్నాయి విద్యార్థుల ఎంపిక సమయంలో రావు స్కూల్ మేనేజ్మెంట్ ప్రధాన కార్యాలయం నిర్వహించిన ఫోటోషూట్ లో స్టేట్ కోఆర్డినేటర్ విజయలక్ష్మి జోనల్ ప్రిన్సిపల్ నిఖిల్ రంగరాజు అకాడమిక్ కోఆర్డినేటర్ అశ్విని సంగారెడ్డి బ్రాంచ్ ప్రిన్సిపాల్ కోచ్ విజయ్ శివరాజ్ యాక్టివిటీ హెడ్ నికిత పాల్గొన్నారు ఈ స్ఫూర్తిదాయక మద్దతు రావు స్కూల్ కమ్యూనిటీలో విద్యార్థుల విజయాలను ప్రోత్సహించడానికి అందరం కలిసి పని చేస్తున్నామన్నారు రావు స్కూల్ విద్యార్థులకు స్పోర్ట్స్ లో ఇలాంటి అవకాశాలు రావడం గర్వంగా ఉందని రావు స్కూల్ గ్రూప్ సీఈఓ నితిన్ రావు తెలిపారు.

## రెడ్డి సంఘం అధ్యక్షుడిగా వట్టిపల్లి మాధవరెడ్డి



కోహెడ మేజర్ న్యూస్ :మండలంలోని తీగలకుంటపల్లి గ్రామ రెడ్డి సంఘం అధ్యక్షుడు తడకల రాజగోపాల్రెడ్డి ఆధ్వర్యంలో నూతన అధ్యక్షుడిగా మంగళవారం వట్టిపెల్లి మాధవరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షునిగా ఇట్టిరెడ్డి నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గొట్టం తిరుపతిరెడ్డి, కోశాధికారిగా మెట్టు సంజీవరెడ్డి, సహాయ కార్యదర్శిగా వట్టిపెల్లి రాజిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా మెత్కుల లింగారెడ్డి, భట్టు రవీందర్రెడ్డి, మూల రాజిరెడ్డి, ఇట్టిరెడ్డి మహేందర్రెడ్డి, ఇట్టిరెడ్డి తిరుపతిరెడ్డి, దాశెట్టి ఆశిరెడ్డి, కరెడ్ల బాపురెడ్డి, చిలుపూరి రాంరెడ్డి, ఇట్టిరెడ్డి బాల్రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా ఎన్నికైన మాధవరెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహాకరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రెడ్డి సంఘం పటిష్టతకు పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల విద్యాధికారి నీలకంఠానికి ఘనంగా వీడుకోలు



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలంలో సుదీర్ఘ కాలం పాటు కొల్చారం మండలంలో గజిటెడ్ కొల్చారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా మరియు మండల విద్యాధికారిగా విధులు నిర్వహించిన సిందం నీలకంఠం బదిలీపై మెదక్ మండలానికి వెళ్లినందున ఈరోజు పోతంశెట్టిపల్లి లోని హనుమమ్మ గార్డెన్ లో మండల విద్యాధికారి కొల్చారం మరియు సిబ్బంది, ఉపాధ్యాయ సంఘాల అధ్వర్యంలో ఆత్మీయ వీడుకోలు కార్యక్రమంచేయటం జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి హాజరయ్యారు, అదేవిధంగా జిల్లా అకడమిక్ ఆఫీసర్ సుదర్శన్ మూర్తి, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి హాజరు అయ్యారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి, మండల వనరుల సిబ్బంది, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హాజరు అయ్యారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ :జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి..సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ మరియు కుల సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు 6, 7,8 తేదీల్లో ఇండ్ల జాభితా (హౌస్ లిస్టింగ్) తయారు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.బుధవారం నుండి హౌస్ లిస్టింగ్ ప్రారంభం కానున్న నేపథ్యంలో మంగళవారం మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, సూపర్ వైజర్లుతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 6, 7,8 తేదీల్లో గ్రామ, మున్సిపాలిటీలో ఇంటింటి జాభితా ప్రారంభం చేయాలని తెలిపారు. రెండు రోజుల్లో ఇంటింటి జాభితా గణనలో ప్రతి ఇంటికి స్టిక్కర్ అంటించాలని, సర్వే పూర్తి అయిన తదుపరి మార్కర్ పెన్ తో తేదీ వేయాలని సూచించారు. 8వ తేదీ నుండి సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం కావాలని తెలిపారు. ఈ ప్రక్రియ 15రోజుల్లో పూర్తి చేయుటకు పభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.జిల్లాలో 21 మండలాలు, 2, లక్షల 13,950 ఇండ్లు సర్వే నిర్వహణకు 1571 ఎన్యూమరేషన్ బ్లాకులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సర్వే నిర్వహణకు గ్రామీణ ప్రాంతాల్లో 1468 మంది, పట్టణ ప్రాంతంలో 256 మందితో కలిపి మొత్తం 1724 మంది ఎన్యూమరేటర్లును నియమించామని, తెలిపారు. పర్యవేక్షణకు గ్రామీణ ప్రాంతాలకు 160 మంది, పట్టణ ప్రాంతానికి 26 మంది, మొత్తం 186 మందిని నియమించినట్లు తెలిపారు. ఎన్యూమరేటర్లగా పీఎస్ ఉపాధ్యాయులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, విఓఎస్ లను నియమించినట్లు తెలిపారు.సర్వే పూర్తయిన ప్రతీ ఇంటికి అంటించిన స్టిక్కర్ లో చెరిగిపోకుండా మార్కర్ పెన్ తో తేదీలు వేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి సర్వే నిర్వహణకు జిల్లాలో ఇండ్లను గుర్తించి సన్నద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. 6వ తేదీ నుంచి ఎన్యూమరేటర్లు క్షేత్ర స్థాయికి వెళ్లి ఇంటింటి జాభితా సర్వే చేయనున్నట్లు తెలిపారు. గణనకు 150 ఇళ్లను ఒక ఎన్యూమరేషన్ బ్లాక్ గా తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ఒక్కొక్కరు రోజుకు కనీసం పది ఇళ్ల చొప్పున పదిహేను రోజుల్లో 150 ఇళ్ల సర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు పేర్కొన్నారు. ఈబీలను పరిగణనలోకి తీసుకున్నామని, అయితే, జనాభా పెరిగినందున ఎన్యూమరేషన్ బ్లాక్ లో 150 కు మించి ఇళ్లు ఉంటే 150 ఇళ్లకు ఒకరు, పైబడిన ఇళ్లకు అదనంగా ఒక ఎన్యూమరేటర్ ను నియమించినట్లు తెలిపారు. సర్వేపై శిక్షణా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు.. రోజుకు పది ఇళ్ల చొప్పున 15 రోజుల్లో ఎన్యూమరేషన్ పూర్తిచేయాలని లక్ష్యాన్ని నిర్దేశించామని, ఎన్యూమరేటర్లకు స్టేషనరీతో కూడిన కిట్ ఇస్తున్నామని తెలిపారు. సర్వేకు ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులను నియమించామని అట్టి ఉపాధ్యాయులు ఒక పూట పాఠశాలకు వెళ్లి మధ్యాహ్న భోజనం అనంతరం సర్వేలో పాల్గొనాలని సూచించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో జిల్లాలోని అన్ని ఇళ్లను సర్వే చేయనున్నట్లు తెలిపారు. ఏ రోజుకారోజు వివరాలను ఆన్లైన్ చేయడానికి డేటా ఎంట్రీ సిబ్బందిని నియమించాలని అన్నారు. సర్వే చేసే ప్రాంతాల్లో ఒక రోజు ముందుగానే విస్తృత సమాచారం ఇచ్చి ప్రజలు సర్వేకు అవసరమైన అన్ని పత్రాలు అందుబాటులో ఉంచుకునేలా అవగాహన కల్పించాలని తద్వారా నిర్దేశిత సమయంలో సర్వే పూర్తవుతుందని తెలిపారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంగళవారం నర్సాపూర్ మండలం రెడ్డిపల్లి . ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రి లో పలు వార్డులను పరిశీలించి పేషెట్స్ తో మాట్లాడటం జరిగింది.ఈ తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆసుపత్రి లో పలు వార్డులను పరిశీలించి పేషెట్స్ తో ఆసుపత్రి పనితీరుపై రోజువారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రి సిబ్బంది అటెండెన్స్ ను పరిశీలించగా డాక్టర్స్, సిబ్బంది అందరూ విధులలో ఉన్నారని డాక్టర్స్ బయోమెట్రిక్ అటెండెన్స్ ద్వారా వారి విధివిధానాలను పరిశీలించడం జరుగుతుందని, విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీహెచ్సీ ఆస్పత్రి ఆవరణలో ఆస్పత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని రోగులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట పిహెచ్సి వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు .

# దాన్యం కొనుగోలులోరైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు.

## అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి..దాన్యం కొనుగోలులోరైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా కొనుగోలు చేసేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందని అదనపు కలెక్టర్ నగేష్ తెలిపారుమంగళవారం హవేలీ ఘన్పూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టామని అన్నారు. రైతులకు ఇబ్బంది తలెత్తకుండా జిల్లాలో కొనుగోళ్లు చేపట్టాలని, . దాన్యం కొనుగోళ్లు జరుగుతున్న తీరును పరిశీలించి, ఏమైనా సమస్యలుంటే అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. జిల్లాలో 490 సెంటర్లు ప్రారంభించడం జరిగిందని ఇప్పటివరకు 1870 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని రవాణా సంబంధిత విషయాల్లో ప్రణాళిక బద్ధంగా వ్యవహరించి పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.సన్న, దొడ్డు రకం దాన్యం బస్తాలు విడివిడిగా భద్రపరచాలని, రకాలు గుర్తించడానికి వీలుగా చేరిగిపోకుండా గుర్తులు వేయాలని పేర్కొన్నారు.కొనుగోలు చేసిన దాన్యం ట్యాగింగ్ చేసిన

మిల్లులకు రవాణా చేసేందుకు, రవాణాకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హవేలీ ఘన్పూర్ తాసిల్దార్, సింధు రేణుక డిప్యూటీ తాసిల్దార్ నవీన్ కొనుగోలు కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు రవాణా చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.. నర్సాపూర్ మండలం ఎర్రకుంట తాండాలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్ మంగళవారం కలెక్టర్ సందర్శించి కొనుగోళ్ల తీరును రిజిస్టర్ ల ద్వారా పరిశీలించారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని అదే రోజు రవాణా చేపట్టి తరలించాలన్నారు. దొడ్డు రకం, సన్నరకం ధాన్యం న్ని పరిశీలించారు.
తేమ శాతం వస్తేనే కొనుగోలు చేస్తున్నామని నిర్వాహకులు కలెక్టర్ కు వివరించారు. సన్న రకం దొడ్డు రకం విక్రయాలను వేరువేరుగా చేపట్టాలని నిర్వాహకులకు చెప్పారు. సన్నరకం ధాన్యానికి ప్రభుత్వం 500 రూ.లు.బోనస్ ఇస్తున్నట్లు రైతులకు కలెక్టర్ తెలియజేసారు.ట్యాబ్ ఎంట్రీని పకడ్బందీగా చేపట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేయాలని అధికారులకు సూచించారు.అనంతరం కొనుగోలు కేంద్రాలలో కల్పిస్తున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. పరిశీలించారు.నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని వర్షాలకు ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రైతులను కోరారు. కలెక్టరు వెంట నర్సాపూర్ ఆర్డిఓ మహిపాల్ రెడ్డి తాసిల్దార్ శ్రీనివాస్ సంబంధిత ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సమగ్ర సర్వే, కులగణన ఇంటింటికీ వెళ్లి వివరాలు సేకరణ

రామయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట పట్టణంలోని సామాగ్రా సర్వే కుల గణన నాలుగో వార్డులో ఎనిమినేటర్ బి మంగమ్మ మంగళవారం డోర్ టు డోర్ స్టిక్కర్ అతికించడంలో భాగంగా ప్రతి కుటుంబానికి ఒక సమగ్ర కుటుంబ సర్వే స్టిక్కర్ డోర్ కు యజమానితో మాట్లాడి స్టిక్కర్ అతికించడం జరిగింది మళ్లీ మేము తిరిగి రెండు రోజుల తర్వాత వచ్చినప్పుడు మాకు ప్రభుత్వం కు సంబంధించిన అంశాలకు అన్ని వివరాలు మేము నమోదు చేసుకోవలసి ఉంటుంది కనుక సంబంధించిన డాక్యుమెంట్లు తీసి పెట్టుకోవాలని ఇంటి యజమాని గారికి తెలియజేయడం జరిగింది నాకు కేటాయించినటువంటి సుమారు 150 ఇండ్లు స్టిక్కర్లు అతికించి వారి యొక్క వివరాలను ప్రభుత్వము విధించిన గడువు వరకు పూర్తి చేయగలనని తెలిపినారు ఈ కార్యక్రమంలో కాలేరు ప్రసాదరావు తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# దిక్కుతోచని స్థితిలో అన్నదాత

కొల్చారం మేజర్ న్యూస్ ......మెదక్ జిల్లా కొల్చారం మండలం వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు పట్టించుకునే పాపాన ఎవరు లేకపోవడం శాపంగా మారింది ఓవైపు వరి కోతలు ప్రారంభం అయ్యాయి. మరోవైపు అకాల వర్షాలు వెంటాడుతున్నాయి. ఇంకోవైపు కొనుగోలు కేంద్రాల్లో వడ్లు కొనుగోలు చేయడం లేదు. ఫలితంగా అన్నదాత అనాథ అవుతున్నాడు. పండించిన వడ్లను కొనుగోలు చేయాలని దీనంగా వేడుకుంటున్నాడు. తెలంగాణలో వరి కోతలు ప్రారంభమై నెల రోజులు కావొస్తున్నాయి. కానీ నేటికీ చాలాచోట్ల వడ్ల కొనుగోళ్లు ప్రారంభం కాలేదు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలకు, ఆచరణకు పొంతనే లేకుండా పోయిందనే విమర్శలున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా 7 వేల 572 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. వర్షాకాలం పండించిన పంటను కాపాడుకోవడం ఒక ఎత్తయి-ంతే.. చేతికొచ్చిన పంటను అమ్ముకోవడం తలకు మించిన భారంగా మారిందని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విసిగిపోయి వడ్లను మిల్లర్లకు అమ్ముకునేలా చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. వరి కోసి రోడ్లపై కుప్పలుగా పోసి దీనంగా చూస్తున్న రైతులు తక్షణమే వడ్ల కొనుగోళ్లను ప్రారంభించాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు



# ఈ మోరికి బాధ్యులు ఎవరు?!

**- 16 కౌన్సిలర్ ఎవరు? ఎక్కడ? - అసలు ఇది ఏ కౌన్సిలర్ కిందికి వస్తుంది - అండర్ గ్రౌండ్ మోరిని ఓపెన్ గా వదిలి పెట్టారు - దీంతో దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ కారణం అవుతున్నాయి - గత పదేళ్ల నుండి అధికారులకు ఎన్ని సార్లు విన్నవించుకున్నా ఫలితం శూన్యం - అసలు ఈ వాడకట్టు తూప్రాన్ మున్సిపల్ లో ఉన్నట్టా? లేనట్టా? - ఎన్నికల అప్పుడే నా వార్డు అంటే నా వార్డు అంటూ గుర్తొస్తుందా? - ఓట్లేడానికే సూర్య నగర్ కాలనీ ఉందా?! - మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత మున్సిపాలిటీ పాలకవర్గానికి లేదా?**

తూప్రాన్, మేజర్ న్యూస్: తూప్రాన్ పట్టణం మెదక్ జిల్లాలోని రెండో అతిపెద్ద మున్సిపాలిటీ. కానీ కనీస సౌకర్యాలు కూడా కరువు. పేరుకు వందల కోట్లు అభివృద్ధి పనులు చేశామని నాయకులంతా ఎన్నికలప్పుడు పెద్దపెద్ద గొప్పలు చెప్పుకుని, దర్జాగా ఓట్లు ఓట్లు వేయించుకున్నారు. కానీ ఓ చిన్న సమస్య గురించి ప్రస్తావిస్తే మాత్రం మొహం చాటేస్తున్నారు. ఇది తూప్రాన్ మున్సిపల్ దుస్థితి. వివరాల్లోకెళ్తే... తూప్రాన్ తాసిల్దార్ కార్యాలయం (పాత మున్సిపల్) వెనకాల ఉన్న సూర్య నగర్ కాలనీని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఓవైపు కల్లు కాంపౌండ్ ఇంపు, మరోవైపు ఓపెన్ నాల కంపు రెండు కలగలిపిన మోరీ నీళ్ళు బయటికి వెళ్లాల్సి ఉండగా, విచిత్రంగా ఆ మోరి నీళ్ళే అంతా తిరిగి ఇళ్లలోకి చేరుతోంది. మా వార్డుకు వచ్చిన కౌన్సిలర్ ప్రశ్నిస్తే ఈ వార్డు నాకు రాదు అంటే నాకు రాదు అంటూ తప్పించుకు తిరుగుతున్నారు. అలాంటప్పుడు మా వార్డులోకి ఎందుకు వస్తున్నారు. అందులో ఒకరు స్వయాన మున్సిపల్ వైస్ చైర్మన్ కాగా మరొకరు బడా పారిశ్రామికవేత్త. కొంతలో కొంత చైర్మన్ పరిష్కారం మార్గం కోసం వెతికిన పరిష్కారం కాలేదు. పదేళ్లపాటు పరిపాలించి ఓ చిన్న 100 మీటర్ల గల్లీకే పరిష్కారం చూపలేని వాళ్ళు మహాసముద్రం లాంటి తూప్రాన్ పట్టణాన్ని ఏ విధంగా అభివృద్ధి చేశారో, మునుముందు ఎలా అభివృద్ధి చేస్తారో చూపించాలి మరి. గతంలో సవ్యంగా సాగుతున్న ఓపెన్ నాలా(మోరీ)ని కొంతమంది అక్రమార్కులు తమ స్వలాభం కోసం చెడగొడితే, స్పందించాల్సిన అసలు కౌన్సిలర్లు, అధికారులు ఎక్కడి నుంచో తీసుకొచ్చిన బెందడిని, మట్టిని కలిపి ఉన్న మోరిని కాస్త మూసేశారు. ఇప్పుడా నీళ్లు ఎక్కడికి వెళ్లాలి అన్న ప్రశ్నకు మాత్రం ఎవరి దగ్గర సమాధానం లేదు. మున్సిపల్ చైర్మన్ అడిగితే కమిషనర్ అడగమంటాడు కమిషనర్ ను అడిగితే కౌన్సిలర్ ను అడగమంటారు కౌన్సిలర్ ను అడిగితే బిల్లులు రాలేదు అంటాడు. బిల్లు ఎందుకు రాలేవంటే ప్రభుత్వం మారింది అంటారు. మరి ఆ ప్రభుత్వంలో ఉన్నపుడు ఏం చేసినట్టో? మరి



కొన్ని గల్లీలో ఎలక్షన్ కోడ్ ఉన్నప్పటికీ యథేచ్ఛగా సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు వేయించిన విషయం తూప్రాం పట్టణం మొత్తం తెలిసిందే. అయినా అడ్డుకుందామంటే, ఎందుకు మన తూప్రాన్ పట్టణమే అభివృద్ధి చెందుతుంది లే అనే ఉద్దేశంతోనే ఈ విషయంలో ఎటువంటి అభ్యంతరాలు చెప్పలేదు. కానీ చిన్న మోరి విషయంలో ఎందుకింత నిర్లక్ష్యం, ఆలస్యం చేస్తున్నారో అర్థం కావడం లేదు. పనులు చేయడం చేతకాకపోతే కౌన్సిలర్ గా పోటీ చేయడం మానుకోవాలి, అంతేగాని బిల్డప్ కోసమో రియల్ ఎస్టేట్ కోసమో పోటీ చేసి తడి బట్ట వేసుకొని ఇంట్లో ఉంటాం అంటే కుదరదు కదా. ఇప్పటికైనా సంబంధిత నాయకులు, కౌన్సిలర్లు, అధికారులతో పాటు చివరికి జిల్లా కలెక్టర్ కూడా స్పందించి ఈ వరికి పరిష్కారం చూపాలని సూర్య నగర్ కాలనీ వాసులు, ప్రజలు, వాహనదారులు, కోరుకుంటున్నారు. ఇదే విషయమై తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డిని వివరణ కోరగా...

విషయం ఇప్పుడే నా దృష్టికి వచ్చింది పరిశీలించి చర్యలు తీసుకుంటా:-

- మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి - సూర్య నగర్ కాలనీలో నెలకొన్న మోరి సమస్య తన దృష్టికి ఇప్పుడే వచ్చిందని, పరిశీలించి క్షేత్రస్థాయిలో పర్యటించి తగు చర్యలు తీసుకుంటానని నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు.

# సమగ్ర ఇంటింటి సర్వేను సహకరించాలి

## మున్సిపల్ చైర్ పర్సన్ మామిండ్ల జ్యోతి కృష్ణ



తూప్రాన్ మేజర్ న్యూస్ : తూప్రాన్ మున్సిపాలిటీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా "సమగ్ర ఇంటింటి సర్వే"ను చేపట్టినందుకు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ తొలిసారిగా అధికారంలోకి వచ్చి ప్రజాపాలనలో భాగంగా సర్వేకు స్ఫూర్తినిచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీ మరియు ఇతర డెడికేటివ్ కమిటీ పెద్దలకు, ఆ కమిటీ వేయడానికి స్ఫూర్తినిచ్చిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తులకు తెలియజేశారు. తెలంగాణ ప్రజల స్థితిగతులను సరిగ్గా అర్థం చేసుకున్నప్పుడే ప్రజలకు అవసరమైన అభివృద్ధిని, సంక్షేమాన్ని చేపట్టవచ్చునే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి ఈనెల 6 తేదీన చేపట్టిన సర్వేకు ప్రతి ఒక్కరూ విధిగా సమాచారం అందించి, సర్వేను విజయవంతం చేయవలసిందిగా తూప్రాన్ మున్సిపల్ చైర్మన్ కోరారు. సరైన సమాచారం ఇవ్వడం వల్ల సరైన ప్రణాళికలకు అవకాశం కలుగుతుందని, సర్వే చేసేవారు సమాచారాన్ని జాగ్రత్తగా సేకరించాలని సూచించారు. సేకరించిన సమాచారాన్ని ఎవరూ బహిరంగంగా వెల్లడించరు కనుక అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని, దాట వేయవద్దని తెలిపారు. సర్వే సిబ్బందికి అన్ని రకాలుగా సహాయ, సహకారాలు చేయడానికి అన్ని స్థాయిల అధికారులు, మున్సిపల్ సిబ్బంది అందుబాటులో ఉంటారని, ఎక్కడైనా ఎలాంటి సమస్య ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని జ్యోతి కృష్ణ తెలిపారు. 15 రోజులపాటు జరిగే ఈ సర్వేకు సర్వే సిబ్బంది ఇంటికే వస్తారు కనుక ఎవరు ఎలాంటి ఆందోళన చెందవద్దని మీ ఇంటికి వచ్చే సర్వే సిబ్బందికి తూప్రాన్ మున్సిపాలిటీ ప్రజలు తగిన విధంగా సహకారం అందించి, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేస్తున్న "ప్రయోజనకరమైన సర్వే"ను విజయవంతం చేయాలని వారు కోరారు.

## కీ శే ఐరేని రవీందర్ గౌడ్ సేవలు చిరస్మనీయం

### టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎ:ం ప్రణీత్ కుమార్

రామాయంపేట మేజర్ న్యూస్ టిఆర్టిఎఫ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు కీ శే ఐరేని రవీందర్ గౌడ్ ఉపాధ్యాయ లోకానికి మరియు విద్యా వ్యవస్థకు చేసిన సేవలు చిరస్మనీయంగా నిలుస్తాయని టిఆర్టిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం ప్రణీద్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం రోజు రామాయంపేట పట్టణంలోని వివేకానంద విద్యాలయం నందు నిర్వహించిన సంస్మరణ సమావేశంలో వారు పాల్గొని కీ శే రవీందర్ గాడ్ గారి సేవలు గుర్తు చేస్తూ మాట్లాడారు. ఉపాధ్యాయ సంఘ నాయకుడిగా మండల, జిల్లా మరియు రాష్ట్ర నాయకులుగా వారి సేవలు అందించడం చాలా గొప్ప విషయం. సంఘం నిర్దేశించిన అన్ని కార్యక్రమాలను అంకిత భావంతో, చిత్త శుద్ధితో వారు ముందుండి నిర్వహించడం వారి ప్రత్యేకత. సమయపాలన మరియు క్రమశిక్షణ విషయంలో రాజీపడని మనస్తత్వం అతని సొంతం ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం చివరి శ్వాస వరకు పోరాటం చేయడం చాలా అరుదైన సందర్భం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శిగా నన్ను విజయపథంలో నడిపించడంలో వారి పాత్ర ఎంతగానో దాగి ఉందని ప్రణీద్ కుమార్ గారు గుర్తుచేస్తూ మాట్లాడారు. రామాయంపేట ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ రవీందర్ గౌడ్ గారితో తనకు ఉన్న అనుబంధం చాలా ప్రత్యేకమని, ఉ




పాధ్యాయ లోకానికి వారి సేవలు మరువలేనివని తెలియజేసారు. నిజాంపేట ఎంఈఓ యాదగిరి మాట్లాడుతూ కీ శే రవీందర్ గౌడ్ గారు ఇప్పుడు మన మధ్య లేడు అన్న విషయం జీర్ణించుకోలేనిదన్నారు. ప్రతి సందర్భంలో అందరిని ఆప్యాయంగా పలుకరించేవరని గుర్తు చేశారు. మాజీ జిల్లా అధ్యక్షులు సబ్బని శ్రీనివాస్ టిఆర్టిఎఫ్ మండల అధ్యక్షులు నాగేందర్ టి ఆర్ టి ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి నర్సింహా రావు టి పి టి ఎఫ్ మండల అధ్యక్షులు రమేష్ టిపియూఎస్ మండల అధ్యక్షులు వెంకటస్వామి టి పి టి ఎఫ్ నిజంపేట మండల అధ్యక్షులు కిరణ్ గారు పాల్గొని నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రవీందర్ గౌడ్ గారి కుటుంబ టిఆర్టిఎఫ్ ఇతర ఉపాధ్యాయ సంఘ నాయకులు, ఉపాధ్యాయులు మరియు ఆత్మీయులు పాల్గొని నివాళులు అర్పించారు.

## కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

### నిజాంపేట మండల బిజెపి నాయకుల డిమాండ్



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలోమంగళవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల్లో వెంటనే ప్రారంభించి ధాన్యం కొనుగోలు చేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది లేనిపక్షంలో జనతా పార్టీ రైతులకు అండగా నిల్చుని ముందు ముందు రాస్తారోకోలు ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చంద్రశేఖర్ జిల్లా ఉపాధ్యక్షులు తీగల శ్రీనివాస్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి నరేష్,మండల ఉపాధ్యక్షులు సిద్దరాంరెడ్డి బూత్ అధ్యక్షులు పోచయ్య మ్యాకల రమేష్ దుర్గొళ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మద్దతు ధర దక్కేందుకే సీసీఐ కొనుగోలు కేంద్రాలు

### -ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ



బెజ్జంకి,సూర్యన్యూస్: రైతులు పండించిన పత్తి పంటకు మద్దతు ధర దక్కేలా సీసీఐ ద్వారా కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ ఏర్పాటు చేస్తుందని ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ తెలిపారు.మండల పరిధిలోని మణికంఠ కాటన్ మిల్లులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సీసీఐ) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ పులి కృష్ణ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు 8నుండి12శాతం తేమ ఉండేలా పత్తిని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు.కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి వెంకటయ్య, డైరెక్టర్లు నర్సయ్య,మౌనిక స్థానిక నాయకులు రంగోని రాజు,ఎర్రల రాజు,గాజే శ్రీను,సత్యం,శంకర్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆన్ జాబ్ శిక్షణతో ఎంతో ప్రయోజనం



రామాయంపేట మేజర్ న్యూస్: ఇంటర్మీడియట్ ఒకేషనల్ విద్యార్థులకు ఆన్ జాబ్ శిక్షణతో ఎంతో ప్రయోజనం చేకూరుతుందని రామాయంపేట పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతిర్మయి అన్నారు. మంగళవారం పట్టణంలో ఒకేషనల్ విద్యార్థులు శిక్షణ పొందుతున్న ఆన్ జాబ్ కేంద్రాలను ఆమె పరిశీలించారు విద్యార్థుల పనితీరు పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. కళాశాలలో ఒకేషనల్ ఎలక్ట్రికల్ విభాగానికి చెందిన విద్యార్థులు పలు మోటార్ వైండింగ్ షాపులలో శిక్షణ పొందుతున్నారు. ఆఫీస్ అసిస్టెంట్ షీప్ చెందిన విద్యార్థులు పలు బ్యాంకులలో శిక్షణ తీసుకుంటున్నారు. అట్టి కేంద్రాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ విద్యార్థులు పొందుతున్న శిక్షణ పనితీరును పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి పలు వివరాలు తెలుసుకున్నారు. ఆమె వెంట కళాశాల ఒకేషనల్ అధ్యాపకులు, జంగం బాల ప్రకాష్ ,అశోక్ గౌడ్, శ్రీనివాస్, శ్రీదేవి ఉన్నారు.

# వృత్తులను కులంగా భావించి గణన చేయవద్దు



## విశ్వబ్రహ్మణ, విశ్వ కర్మ సంఘం అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్

హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : నేటి నుంచి చేపదుతున్న బీసీ కుల గణనలో కమ్మరం, వడ్రంగం, కంచరి, శిల్పం, స్వర్ణకారం, కంచరి, శిల్పం, స్వర్ణకార వృత్తులు చేస్తున్న తమ సంఘీయులను విడివిడి కులాలుగా పరిగణించకుండా పంచదాయ వృత్తులు చేస్తున్న విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మలను ఒకే కులస్థులుగా పరిగణించి, బిసి కుల గణనలో ఎన్యుమరేట్ చేసే విధంగా తగు మార్గ దర్శకాలు విడుదల చేయాలని బీసీ ప్రత్యేక(డెడికేటెడ్) కమిషన్ చైర్మన్ బూసాని వెంకటేశ్వర్ రావుకు తెలంగాణ విశ్వబ్రహ్మణ, విశ్వ కర్మ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు లాలుకోట వెంకటాచారి, అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ లు విజ్ఞప్తి చేశారు. బిసి కుల గణనలో పాల్గొనే ఎన్యుమరేటర్లకు, సూపర్వైజర్లకు తగిన మార్గదర్శకాలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఈ మేరకు మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కమ్మరం, వడ్రంగం, కంచరి, శిల్పం, స్వర్ణకార సాంప్రదాయ వృత్తులను చేస్తున్న వారందరు విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మలేనని అన్నారు. విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘీయులను గతంలో జరిగిన జనాభా గణనలో వృత్తులనే కులాలుగా భావించి ఎన్యుమరేషన్ జరిగిందన్నారు. దాని వలన తాము అన్ని రంగాలలో నిర్లక్ష్యం చేయబడి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి చొల్లేటి కృష్ణమాచారి, కోశాధికారి రాఘఫణీంద్ర చారి, గ్రేటర్ అధ్యక్షులు నాగారం భాస్కర్ చారి, తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డల అభిరుచుల మేరకు తల్లిదండ్రులు వారి అభివృద్ధికి ప్రోత్సాహాన్ని అందచేయాలి

## సామాజికవేత్త అంజనీ కుమారి

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తమ బంగారు భవిష్యత్తును తీర్చుకొనడంలో నేటి యువత ఎదుగుదలలో ముఖ్య భూమికను పోషి స్తున్నది కేవలం వారి ఆలోచన విధానమే చదువు ఉద్యోగము సంపదలు ఆ తర్వాత యువత జీవన విధానముతో ముడిపడి ఉన్నాయి , తల్లిదండ్రులు ముఖ్యముగా మన స%శీ% స్మృతి సాంప్రదాయాల పట్ల సమాజం పట్ల తమ పిల్లలకు గురుతరమైన బాధ్యతను తమ వ్యక్తిత్వ వికాసానికి దృఢమైన సంకల్పాన్ని కలిగించాలి, అప్పుడే చదువుతోపాటు జీవన విధానంలో ఉత్తమ విలువల వైపు ఉదాత్త ఆశయాల వైపు బిడ్డలు అడుగులు వేస్తారు, తల్లిదండ్రులు పిల్లల అభిరుచులను గౌరవిస్తూ సమాజం పట్ల వారి బాధ్యతను గుర్తె రిగేలా చేయాలి అవసరమైనప్పుడు తల్లిదండ్రులుగా కాక ఒక మంచి స్నేహితులుగా వారితో మెలగాలి, వారి అభి ప్రాయాలు, అభిరుచులను తెలుసుకొని మసలుకోవాలి , కానీ కొన్ని సందర్భాలలో కుటుంబ అవసరాల రీత్యా లేదా ఉద్యోగరీత్యా పిల్లలకి తల్లిదండ్రులకు మధ్య గ్యాప్ ఏర్పడుతుంది తల్లిదండ్రుల నిరంతర పర్యవేక్షణ బిడ్డల %జీబర్% లేని కారణంగా యువత గాడి తప్పి, వ్యసనాలకు, ఒత్తిళ్లకు లోనై ఆత్మహత్యలకు గురి అవుతున్నారు, అలాంటి సందర్భాలలో బాధ్యత గల తల్లిదండ్రులు కేవలము ఒక తల్లిదండ్రులు గానే కాక ఒక టీచర్ గా ఒక ప్రీచర్ గా ఒక కోచర్ గా ఒక ఫ్రెండ్ గా ఒక ఫిలాసపర్ గా ఒక గైడ్ గా వారి పట్ల వ్యవహరిస్తే, యువత సమాజం పట్ల బాధ్యత కలిగిన వ్యక్తులుగా ఎదగడానికి ఉన్నతమైన స్థితికి వెళ్లడానికి మనమే కారకులము కాగలము అని నమ్మే వారిలో మొదట వ్యక్తిని నేనే, అన్నారు ఇలా



మనం వాళ్ల అభిరుచులను ప్రోత్సహించడంతో పాటు అదే సమయంలో వారి బాధ్యతలను తెలియజేస్తూ మనము వారికి తోడుగా తోడ్పాటుగా వారితో కలిసి ప్రయాణము చేయగలిగిన రోజున ఒక్క భారతదేశ%శీ% లోని సమాజానికే కాదు ,ప్రపంచ దేశాలు సయితము మన వైపు చూడగలు గుతాయని అట్టి ఆదర్శమైన సాంప్రదాయాలతో దృఢమైన కుటుంబ జీవన విధానాలతో ప్రతిష్టమైన గురుతర బాధ్యత కలిగిన పౌరులుగా రూపొందింపబడతారని జాతి గర్వించే భావి భారత పౌరులుగా తీర్చిదిద్దబడతారని భారతదేశ ఆర్ష సంస్కృతీ వైభవ విభవ ప్రాభవాలతో ఆలరార గలరని దేశానికి సారధు లుగా వారదులుగా మహారధులుగా ప్రాణ%శీ% గా ప్రణవ%శీ% గా మారగలరని ఇనుప కండలు ఉక్కు నరాలు వజ్ర సంకల్పం ఉన్నటువంటి యువతే భారతదేశానికి గొప్ప సంపదఅని యువతను మరియు తల్లిదండ్రులను ఉద్దేశించి అంజనీ కుమారి గారు అన్నారు ఈ కార్యక్రమం సాంప్రదాయ కళలకు అత్యంత ప్రాధాన్యత ను నేటి యువతకు ఉన్నతోన్నత శిఖరాలకు ఎదగడానికి ఒక ప్లాట్ ఫామ్ ను కలుగజేసిన శిఖరం ఆర్ట్స్ థియేటర్ అధినేత కృష్ణ గారికి హృదయపూర్వక ధన్యవాదములు ఈ కార్యక్రమంలో భారతదేశ అభివృద్ధికి ప్రాణనాడులు జీవనాడు డు అయిన యువతను ఉన్నతోన్నత శిఖరాలను అధిరోహింపచేసిన ఆదివశి%శీ%పచేసిన అధిష్టింపజేసిన గురుదేవులకు పాద పూజను సమర్పింప జేయడం అత్యంత అభినందనీయం ఈ కార్యక్రమం నవంబరు మూడో తారీఖు ఆదివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం వరకు శ్రీ పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయంలో శిఖరం ఆర్ట్స్ థియేటర్ మరియు రఘు అరకపూడి సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమము నందలి బాలోత్సవంలో అయోధ్య రామ బాలల పురస్కారాల వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహింపబడ్డాయి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీవీ ప్రొడ్యూసర్ షరీఫ్ మరియు యువ కళా వాహిని ప్రెసిడెంట్ లక్ష్మణరావు నాట్య గురువులు కళ్యాణి భాగ్య సాయి, అనిత, ఫణి దుర్గ మరియు %ణతీ%, విజయ్ కుమార్, లక్ష్మిశాంకరీ పాల్గొనగా వ్యాఖ్యాతగ మోహనకృష్ణ వ్యవహరించారు , ఈ వేడుకలను శిఖరం ఆర్ట్స్ థియేటర్ అధినేత శ్రీకృష్ణ ఎంతో ఘనంగా నిర్వహించినారు, చివరగా కూచిపూడి మరియు భరతనాట్యము లందు ప్రతిభ కనబరిచి ఆ నృత్య కళను అత్యద్భుతంగా ప్రదర్శించిన విద్యార్థులకు అయోధ్య రామ బాల పురస్కారాలు అందజేయడం జరిగినది

# కులగణనతో బ్రాహ్మణులకు తీవ్రమైన అన్యాయం



## ఆందోళన వ్యక్తం చేసిన పలు బ్రాహ్మణ సంఘాల నేతలు

హిమాయత్‌నగర్, మేజర్ న్యూస్ : కులగణన చేసే సందర్భంలో కులాలను విభజించి వివరాలు సేకరించే పద్ధతి సరికాదని, కులగణన వల్ల కొన్ని వర్గాలకు తీవ్రమైన అన్యాయం జరిగే అవకాశం ఉందని పలు బ్రహ్మణ సంఘాల సంఘాల నాయకులు గిరి ప్రసాద్ శర్మ, చింతపల్లి మంగళపతి రావు, దర్శనం శర్మ, మురుకుంట్ల రాజేశ్వర శర్మ, ఉప్పల బాలసుబ్రహ్మణ్యంలు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తొందర పడితే ఇరుకున పడుతుందని, అగ్రకులాల జాబితాలో ఉండి కడు పేదరికంతో మగ్గుతున్న బ్రాహ్మణ వైశ్య ఇతర కులాలకు అన్యాయం జరగడం కాకుండా కులాల మధ్య విబేధాలు మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ మేరకు మంగళవారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు బోర్పట్ల హనుమంతాచార్య, వివిఎస్ఆర్.మూర్తి, మల్లాది చంద్రమౌళి, పి.భీమ్ సేన్ మూర్తి, సత్యనారాయణ మూర్తిలతో కలసి వారు మాట్లాడుతూ దీనివల్ల కులాల మధ్య ఐక్యత లోపించి వేరు వేరు వర్గాలుగా ప్రభుత్వమే విభజించే విధానం సరికాదని, దీనిని సవరించాలన్నారు. బ్రాహ్మణ వైశ్య ఇతర అగ్రకులాలలోని శాఖల జోలికి వెళ్లకుండా కేవలం రాజ్యాంగంలో ఉన్నట్లుగా కులాలలను గణన చెయ్యాలన్నారు. రాజ్యాంగంలో ఎక్కడ ఉపకులాల ప్రస్తావన లేదు కనుక ప్రభుత్వం ఈ సర్వేను ఆపేసి ముందు ప్రజల అభిప్రాయాలు తీసుకుని తర్వాత కమిషన్ ను నియమిస్తే బాగుంటుందన్నారు. అలాగే కులగణన కంటే ముందు కులగణన చేసేందుకు ప్రజల అభిప్రాయ సికరణ కు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఒక కులానికి పెద్ద పీటవేయ్యడం సబబు కాదని, అలాగే గత ప్రభుత్వం కూడా దళిత బందు పెట్టి నేడు ఆ ప్రభుత్వమే లేకుండా పోయిందన్నారు ఇప్పుడు మళ్ళీ కాంగ్రెస్ ప్రభుత్వం మరో కులానికి పెద్ద పీట వేసి ప్రజల్లో చులకన కావద్దని విజ్ఞప్తి చేశారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా క్రీడోత్సవాలు




హైదరాబాద్ మేజర్ న్యూస్ : దిల్సుక్ నగర్ నారాయణ పాఠశాలలో నారాయణ ప్రీమియర్ ఎం పి ఎల్ క్రీడోత్స వాలు ఘనంగా నిర్వ హించారు ఈ స్పోర్ట్స్ మీట్ కు ముఖ్య అతిథులుగా ట్రాఫిక్ సి ఐ , మల్లేష్ మరియు జి. ఎం.గోపాల్ రెడ్డి , ఎజి ఎం హేమాంబరి . ఆర్,ఐ రవిప్రసాద్ , ఆర్ డీ మహేశ్వరి, మీనా కో ఆర్డినేటర్ గాయత్రి, ఏ ఓ కిరణ్ లు జ్యోతిప్రజ్వలనతో క్రీడా ఉత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ మల్లేష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టిపెడుతూనే శ్రీడల ద్వార మానసిక దృఢత్వాన్ని పెంపొందించు కోవాలని తెలియజేసారు మరియు పాఠశాల ప్రిన్సిపల్ అనిలోకుమార్, వైస్ ప్రిన్సిపాల్ సౌమ్య విద్యార్థులను ఉద్దేసించి మాట్లాడుతూ క్రీడలు మానిసిక ఉల్లాసానికి దోహదపడతాయని చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే రాబోయేరేజులలో విద్యార్థులు, విద్యలో చురుకుగా ఉంటారని తెలియజేసారు.ఈ క్రీడా ఉత్సవాన్ని మార్చ్ ఫాస్ట్ ప్రారంభించి పలు ఆటలలో చురుకుగా పాల్గోని, విజయం సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేసారు.

# పద్మశాలి సంఘం తెలంగాణ రాష్ట్ర సలహాదారుగా బొద్దున బాపూజీ నియామకం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం సలహాదారుగా మౌలాలి డివిజన్ పరిధిలోని గీతానగర్ కు చెందిన బొద్దున బాపూజీ (బాపన్న) నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట సంఘం (నెం.98/23) అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ అధ్యక్షతన సోమవారం జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఆయన ప్రకటించారు. ఈ సమావేశంలో బొద్దున బాపూజీని రాష్ట్ర సలహా దారుగా నియమిస్తూ ఆయన ఉత్తర్వులు జారీ చేశారు. బొద్దున బాపూజీ గతంలో జీహెచ్ఎంసీ మౌలాలి డివిజన్ ఏరియా కమిటీ సభ్యుడు గాను, గీతనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడుగా చురుకుగా పని చేసి, ప్రజలకు తన వంతు సేవలను అందచేసి మన్ననలు పొందారు. అందరికీ సుపరిచితుడైన ఆయన సేవలను పరిగణన లోకి తీసుకుని, ప్రజాసంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ ఆయనను తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర సలహాదారుగా బాధ్యతలను అప్పగించారు.ఈ సందర్భంగా మంగళవారం బొద్దున బాపూజీ మాట్లాడుతూ..సంఘం అభివృద్ధికి తన శాయశక్తుల పని చేస్తానని చెప్పారు. తనకు కేటాయించిన ఈ పదవికి తగిన న్యాయం చేస్తానని స్పష్టం చేశారు. సంఘ కార్య వర్గానికి ఎప్పటికప్పుడు సమయానుకూలంగా సరియైన సలహాలు ఇచ్చి సంఘం అభ్యున్నతిలో అన్ని విధాలా పాలుపంచు కొంటానని తెలియజేశారు.తన సేవలను గుర్తించి కీలక బాధ్యతలను అప్ప గించినందుకు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజ్ కుమార్ కి, సహకరించిన గౌరవ అధ్యక్షులు బూర మల్లేషంకు కృతజ్ఞతలు తెలి పారు.వారు నాపై ఉంచిన నమ్మకానికి అన్ని విధాలా వారికి చేదోడు వాదోడుగా ఉంటానని, మనసా, వాచా, కర్మణా మాట ఇస్తున్నానని తెలిపారు. అదేవిధంగా తనతో పాటు నూతన కార్యవర్గంలో చోటు పొందిన కులసోదరులకు, బొద్దున బాపూజీ శు భాభినందనలు తెలిపారు.

## రాహుల్ కోసం భారీగా తరలిన హిమాయత్ నగర్ కాంగ్రెస్ శ్రేణులు ..



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఘన స్వాగతం పలికేందుకు బేగంపేట విమా నాశ్ర యానికి కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ డివిజన్ నుంచి కాంగ్రెస్ శ్రేణులు తరలి వెళ్లారు. మంగళవారం కుల గణన పై బోయినపల్లి గాంధీ ఐడియాలజీ సెంటర్లో జరిగే సదస్సుకు ముఖ్యఅతిథిగా రానున్న నేపథ్యంలో ఆయనకు స్వాగతం పలికేందుకు వెళ్లారు. డివిజన్లో బైక్ ర్యాలీ నిర్వహించి, అనంతరం విమానాశ్రయానికి వెళ్లారు. మహారాష్ట్ర ,జార?ండ్ ఎన్నికల్లో బిజీగా ఉన్నప్పటికీ తన దేశవ్యాప్త బీసీ కుల గణన హామీ మేరకు రాష్ట్రానికి రాహుల్ గాంధీ రావడం తన చిత్తశుద్ధికి నిదర్శనం అని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రామన్ గౌడ్, ఇతర నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ కళాశాల గేటు ముందు కుటుంబ సభ్యుల ఆందోళన

## తల్లిదండ్రుల రోదనలు - బాధితులకు విద్యార్థి సంఘాల సంఘీభావం

జిన్నారం మేజర్ న్యూస్:నారాయణ కళాశాలలో ఇంటర్ విద్యార్థిని వైష్ణవి ఆత్మహత్య చేసుకున్న నేపథ్యంలో మంగళవారం కళాశాల క్యాంపస్ గేటు ముందు కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పోగై ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ఆందోళనకారులకు పలు విద్యార్థి సంఘాల నాయకులు సంఘీభావం ప్రకటించి నిరసన వ్యక్తం చేశారు.కళాశాల యజమాన్యం వైఖరి పై తీవ్రంగా మండిపడుతూ వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యార్థిని ఆత్మహత్యకు కారణం కళాశాల ఏజమాన్య%శీ% అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ దశలో గేటు లోపలికి వెళ్లే ప్రయత్నం చేయడంతో ఆందోళన కారులను పోలీసులు ఆందోళన చేయవద్దని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.మ-రోవైపు క్యాంపస్ గేటు ముందు తల్లిదండ్రుల రోదనలు మిన్నంటాయి. విద్యార్థిని మృతి పై టిఆర్ఎస్వి, ఎస్ఎఫ్ఐ, నవ తెలంగాణ విద్యార్థి శక్తి సంఘాల నాయకులు తీవ్రంగా ధ్వజమెత్తారు. కళాశాల గుర్తింపును రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. కళాశాల వద్ద ఆందోళనకారులతో ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో పోలీసులు పెద్ద ఎత్తున బందోబస్తు ఏర్పాటు చేశారు.బాధిత కుటుంబానికి మద్దతుగా టిఆర్ఎస్వి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ వరికుప్పల వాసు, కుత్బుల్లాపూర్ ప్రెసిడెంట్ అఖిల్, జనరల్ సెక్రటరీ యశ్వంత్ కుమార్, నవతెలంగాణ విద్యార్థి శక్తి రాష్ట్ర అధ్యక్షుడు పవన్ కుమార్, జనరల్ సెక్రటరీ సాయికిరణ్, సభ్యులు అఖిల్, జితేందర్ సాయి, జయంత్, ఎస్ఎఫ్ఐ నాయకులు కళాశాల క్యాంపస్ గేటు ముందు బైఠాయించి పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేశారు. ఎక్కడ ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా



బొల్లారం జిన్నారం సిఐలు ఏ.గంగాధర్, సుధీర్ కుమార్, ప్రవీణ్ రెడ్డి, ఎస్సై. దశరథ్, ఎస్ఐ నాగలక్ష్మి, రాములు, పోలీస్ శాఖ సిబ్బంది బందోబస్తు చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆందోళనకారుల నినాదాలతో కళాశాల ముందు ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. అంతకుముందు పటాన్చెరువు డిఎస్పి రవీందర్ రెడ్డి, జిన్నారం తాసిల్దార్ బిక్షపతి, ఆర్ఐ జయ ప్రకాష్ నారాయణ కళాశాల వద్ద పరిస్థితిని సమీక్షించారు. మృతి చెందిన వైష్ణవి మృతదేహాన్ని పటాన్చెరు ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం నిర్వహించి అనంతరం కుటుంబ సభ్యులకు పోలీసులు అందజేశారు.కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, విద్యార్థి సంఘాల నాయకులు, పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్చరీ రాష్ట్ర అధ్యక్షులు తలకొక్కుల రాజుకు సన్మానం

**- అర్చరీ క్రీడను గ్రామీణ ప్రాంతాలకు విస్తరింప చేయాలి**

**- సామాజిక ప్రజా సేవకురాలు మహమ్మద్ సుల్తానా ఉమర్**



గజ్వేల్ మేజర్ న్యూస్ : తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన ప్రముఖ న్యాయవాది తలకొక్కుల రాజు ను మంగళవారం ఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, సామాజిక ప్రజాసేవకురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్ మాట్లాడుతూ గజ్వేల్ పట్టణానికి చెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవాదీ సామాజికవేత్త తలకొక్కుల రాజు తెలంగాణ ఆర్చరీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం అభినందనీయమన్నారు. భారత దేశంలో ప్రాచీన రాజుల కాలంలో విలువిద్య ఎంతో ప్రముఖమైనదని, అలాంటి విలువిద్య ఆధునిక కాలంలో శాస్త్ర సాంకేతికత పరిజ్ఞానంతో నగరాలకు ఉన్నత వర్గాలకు మాత్రమే పరిమితమైందని అన్నారు. అలాంటి ఆర్చరీ క్రీడలను రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాలకు విస్తరింప చేయాలని ఆమె పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారులను ప్రోత్సహించి ఆర్చరీ క్రీడలలో నిష్ణాతులను చేయాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర నాయకులు తుమ్మ శ్రీనివాస్, ఎస్ఆర్ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, కోశాధికారి మహమ్మద్ ఉమర్ తదితరులు పాల్గొన్నారు.

# వార్డెన్లు పెరిగిన మెస్ ఛార్జీలకు అనుగుణంగా మెనూ సక్రమంగా పాటించాలి

**- వసతి గృహ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలి -ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్ధన్**

సిద్దిపేట(ఆర్ సి) మేజర్ న్యూస్ : ఇకనైనా విద్యార్థులకు మెస్,కాస్మోటిక్ చార్జీలు మెనూ ప్రకారం సక్రమంగా అందే విధంగా వసతి గృహాల అధికారులు చర్యలు చేపట్టాలని ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్ సూచించారు.మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని స్థానిక ఎడ్ల గురువారెడ్డి భవన్ లో ఏఐఎస్ఎఫ్ నాయకులతో కలిసి ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గత ఎన్నో ఏళ్లుగా విద్యార్థి సంఘాల పోరాటాలు,త్యాగాల ఫలితంగా మెస్,కాస్మోటిక్ చార్జీలు పెరిగాయని,అవి పెంచినందుకు నూతన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.అదే విధంగా ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల పట్ల ఇంకా శ్రద్ధ చూపించాలని,ప్రతి సంవత్సరం పెరిగిన ధరలకు అనుగుణంగా చార్జీలు పెంచడానికి ప్రయత్నం చేయాలన్నారు.ఇక సంక్షేమ వసతి గృహ అధికారులు గతంలో మెస్ చార్జీలు తక్కువ ఉన్నాయని,నిత్యావసర వస్తువుల ధరలు ఎక్కువ ఉన్నాయని విద్యార్థులకు నాసిరకం ఆహారం అందించడం,మెనూ సక్రమంగా అమలు చేయలేకపోయారని ఇక అవన్ని పునరావృతం కాకుండా చూసుకోవాలన్నారు.ఇటీవల మెస్ కాస్మోటిక్ చార్జీలు భారీగా పెంచిన సందర్భంగా విద్యార్థులకు సక్రమంగా మెనూ అందించాలని,నాణ్యమైన ఆహారంతో ఖచ్చితంగా చికెన్,కోడిగుడ్లు,అరటిపండ్లు



అందించాలని డిమాండ్ చేశారు. కొంతమంది అధికారులు సక్రమంగా పని చేయడం లేదని,వసతి గృహానికి సరిగా రావడం లేదని,విద్యార్థులను నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. బోగస్ హాజర్లు వేసి తప్పుడు లెక్కలు చూపిస్తూ,హాస్టళ్లలో అక్రమాలకు పాల్పడుతున్నారని అలాంటి అధికారులపై దృష్టి పెడతామని విద్యార్థులను పట్టించుకోకుండా,నిర్లక్ష్యం చేస్తూ,సక్రమంగా విధులు నిర్వహించని వార్డెన్ లపై చర్యలు తీసుకునే వరకు వదిలిపెట్టే ప్రసక్తి లేదని హెచ్చరించారు.ఈ నెల చివరి వారంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ వసతి గృహాలను సందర్శిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగెం మధు,జిల్లా సహాయ కార్యదర్శి వేల్పుల ప్రసన్న కుమార్,జిల్లా నాయకులు జక్కుల అనిరుధ్,బాణోత్ నవీన్,యాశీన్,శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

# వరి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన

## సహాయ వ్యవసాయ ఇంచార్జ్ సంచాలకులు రాజ్ నారాయణ ఇంచార్జ్



రామాయంపేట మేజర్ న్యూస్ : రామయంపేట పట్టణంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసినటువంటి వరి కొనుగోలు కేంద్రాన్ని ఇన్చార్జి సహాయసంచాలకులు రాజ్ నారాయణ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామయంపేట మండల వ్యాప్తంగా 16,492 ఎకరాల్లో వరి పంట ఈ వాన కాలంలో సాగు జరిగిందని మండల వ్యాప్తంగా 43,209 మెట్రిక్ టన్ల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉంది వీటి కొనుగోలు కోసం మండల వ్యాప్తంగా 13 సెంటర్లు ప్రాథమిక సహకార సంఘాల ద్వారా మరియు రెండు కేంద్రాలు ఐకెపి కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ఈరోజు 13 కేంద్రాల ద్వారా కొనుగోలు ప్రారంభం జరిగిందని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కనీస నాణ్యత ప్రమాణాలు పాటించినట్లయితే ప్రభుత్వ మద్దతు ధర లభించే అవకాశం ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి ప్రవీణ్ తో పాటుగా ప్రాథమిక సహకార సంఘం సీఈవో పుట్టి నర్సింలు మరియు రైతులు పాల్గొన్నారు.













# NDPS Act లో నిందితులు ఇద్దరికి 5 సంవత్సరాల జైలు శిక్షా

**- 25 వేల రూపాయల జరిమానా - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఐపియస్**

జిన్నారం మేజర్ న్యూస్:నేరం సంఖ్య: 122/2022, సెక్షన్: 20(%దీ) చీణూూ ాూషె%, బొల్లారం పోలీసు స్టేషన్: ఫిర్యాది కొత్వాల్ ఆనంద్ కృష్ణారెడ్డి తండ్రి జయరాం రెడ్డి, నివాసము జయరాంరెడ్డి కాలనీ, బొల్లారం గ్రామం.ద్వారా తెలిసినదేమనగా..

తేది: 14-06-2022 నాటి ఉదయం అందాజ 8 - 10 గంటల సమయంలో బొల్లారం ఎగ్జిబిషన్ గ్రౌండ్ నందు వాకింగ్ చేస్తూ ఉండగా.. నిందితుడు %ూా%1 తులారం పేడ అను వ్యక్తి తన వద్ద గంజాయి ఉందని మరొక వ్యక్తికి అమ్ముతాను అని మాట్లాడుతుండగా, అట్టి వ్యక్తి దగ్గరకు వెళ్లి, తనకు కూడా గంజాయి కావాలని చెప్పగా మరొక వ్యక్తి %ూా%2 ప్రేమ్ మెహర్ ద్వారా గంజాయి తెప్పించగా ఇద్దరు వ్యక్తులను పట్టుకొని,

నిందితులు కిరాయి ఉంటున్న ఇంటి వద్దకు తీసుకొని వెళ్ళగా సూట్ కేసు నందు 6 కిలోల గంజాయి ప్యాకెట్లు ఉన్నాయని, నిందితులిద్దరిని పట్టుకొని పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసిన అప్పటి బొల్లారం పోలీస్ఉ స్టేషన్ ఎస్.హెచ్.ఓ సురేందర్ రెడ్డి కేసు నమోదు చేసి, విచారణ అనంతరం నిందితులను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టగా కేసు పూర్వపరాలను విన్న మొదటి అదనపు డిస్ట్రిక్ట్ %ౘ% సెషన్స్ జడ్జి శ్రీమతి కె. జయంతి నిందితులకు 5 సంవత్సరాల జైలు శిక్ష మరియు 25 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.నిందితుల వివరాలు: %ూా%1 తులారాం పేట తండ్రి జిను పేడ వయసు: 19 సంవత్సరాలు, వృత్తి: సెంట్రింగ్, నివాసము: పూలపల్లి గ్రామం, మల్కాన్గిరి జిల్లా, ఒడిస్సా రాష్ట్రం. %ూా%2 ప్రేమ్ మెహర్ తండ్రి నారాయణ మెహర్, వయసు: 32 సంవత్సరాలు, వృత్తి: సెంట్రింగ్, మల్కానగిరి టౌన్, ఒడిస్సా రాష్ట్రం.

నిందితులకు శిక్షపడేలా కృషి చేసిన అధికారులు అప్పటి యస్.హెచ్.ఒ./ ఇన్వెస్టిగేషన్ అధికారి సురేందర్ రెడ్డి ఇన్స్పెక్టర్, ప్రస్తుత యస్.హెచ్.ఒ. ఎ.గంగాధర్ ఇన్స్పెక్టర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేశ్వర్, కోర్ట్ డ్యూటీ కానిస్టేబుల్ అశోక్, కోర్ట్ లైజనింగ్ అధికారి కె.సత్యనారాయణ ఎస్ఐ లను ఎస్పీ అభినందించారు.